

విత్తన మాఫియాకు అడ్డుకట్ట పడేనా?



- పొరుగు రాష్ట్రాల నుంచి నకిలీ పత్తి విత్తనాలు
- ఏటా సీజన్‌లో ఇదే తంతు
- అప్రమత్తంగా లేకపోతే మళ్లీ గతేడాది పరిస్థితే
- కొత్త ప్రభుత్వమైనా దృష్టిసారిస్తే రైతులకు మేలు

బెజ్జూరు, ఏప్రిల్ 6: జిల్లాలో కొన్నేళ్లుగా నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. దాన్ని అరికట్టే చర్యలు లేని కారణంగా నకిలీ విత్తన మాఫియా చెలరేగిపోతోంది. దీంతో రైతులు వారు చెప్పే మాటలు నమ్మి నిలువునా మోసపోతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొన్న సీడ్ మాఫియా వారికి నకిలీ విత్తనాలు అంటగట్టి లక్షలు గడిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నారన్న చందంగా విత్తన మాఫియాపై టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో చర్యలకు శ్రీకారం చుట్టిన అధికారులు కేవలం దాడులకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఫెయిల్యూర్, నకిలీ, నాణ్యత లేని విత్తనాలకు సంబంధించి తయారీదారులు, అమ్మకందారులు, రవాణాదారులపై కేవలం చీటింగ్ కేసులతోనే సరిపెడుతుండటంతో దళారులు ఏటా రెచ్చిపోతున్నారు. కొన్నేళ్లుగా జిల్లాలో నకిలీ పత్తివిత్తనాలను రైతులకు అంటగట్టి లక్షలు ఆర్జిస్తున్నారు.

నకిలీ పత్తివిత్తనాలు సరఫరా చేసే వ్యక్తులపై మామూలు కేసులే బనాయిస్తుండటంతో అక్రమార్కులు ఒక్కరోజులోనే బెయిల్‌పై విడుదలై యథేచ్ఛగా తిరుగుతూ యథావిధిగా అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అప్పుడప్పుడు అధి కారులు చేస్తున్న దాడుల్లో అక్రమార్కులు పట్టుబడ్డా కేవలం చిన్నాచితక వ్యాపారులే దొరకడం వారిపైన చిన్న కేసులు నమో దు చేయడమే తప్ప పెద్ద కేసులు లేకపోవడంతో వారు వ్యాపారాన్ని ఆప డం లేదు. సీడ్‌మాఫియా నడుపుతున్న అసలు సూత్రధారులపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఈ దందా విచ్చలవిడిగా సాగుతోంది.

ఈ ఏడాదైనా దృష్టి సారించేనా..

మరో రెండు నెలలు గడిస్తే వానాకాలం సీజన్ ప్రారంభమవుతుంది. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలు అంటగట్టి నిలువునా ముంచుతున్నారు. ఏటా ఏప్రిల్, మే మాసాల్లోనే విత్తనాలను ఈ ప్రాంతానికి చేర్చి నిల్వ పెడుతున్నారు. అక్రమార్కులకు ఇక్కడి వారి అండదండలు పుష్కలంగా ఉండటంతో వారు ఆడిందే ఇట పాడిందే పాటగా కొనసాగుతోంది. ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యవసాయం పేరుతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భూములను కౌలుకు తీసుకొని ఇక్కడే ఉంటూ నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు ఏటా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా నకిలీ విత్తనాలు నాటడం మూలంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నకిలీ పత్తి విత్తనాలపై దృష్టిసారిస్తారా? అని వేచిచూస్తున్నారు. నకిలీ విత్తన దందాపై దృష్టి వహించినట్లయితే రైతులకు మేలు చేకూరే అవకాశం ఉంది.



బెజ్జూరులో సాగు చేసిన పత్తి(ఫైల్)

మాఫియాకు అడ్డేది..?

కొన్నేళ్లుగా జిల్లా వ్యాప్తంగా జరిపిన పోలీసుల దాడుల్లో అనేక మంది అక్రమార్కులు పట్టుబడినా దందా మాత్రం ఆగడం లేదు. టాస్క్‌ఫోర్స్, పోలీసు, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నా అదే పరిస్థితి. కొంత మంది అక్రమార్కులు పోలీసులు దాడులు చేస్తారని భావించి పొరుగున ఉన్న మహారాష్ట్రలో నిల్వలు పెడుతున్నారన్న అనుమానాలు ఉన్నాయి. మొత్తానికి ఎన్ని దాడులు నిర్వహించినా వారి వ్యాపారం మాత్రం ఆగడం లేదు. కల్తీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపాలి. కల్తీ విత్తన ముఠాలతో అధికారులు కుమ్మక్కైనట్లు తేలితే ఉపేక్షించొద్దు. అలాంటి వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు అప్పటి ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండేళ్ల క్రితం ఆదేశాలు జారీచేసినా నకిలీ మాఫియా మాత్రం ఆగడం లేదు.

కల్తీవిత్తనాలపై కలెక్టర్లు, ఎస్పీలు ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని చెప్పినా అక్రమార్కులు మాత్రం వారి వ్యాపారాన్ని వీడటం లేదు. కొన్ని చోట్ల అధికారులే వారికి వంతు పాడుతున్నారన్న విమర్శలు సైతం ఉన్నాయి. దీంతో వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోందన్న అభిప్రాయాలున్నాయి.

గ్రంథాలయంలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



గ్రంథాలయాన్ని సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 6: పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు, స్టడీమెటీరియల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడంతోపాటు వేసవిదృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ ఇతరసౌకర్యాలు కల్పించాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయంలో పూర్తిసౌకర్యాలు కల్పించాలన్నారు. అభ్యర్థులకు అవసరమయ్యే టేబుల్, రైటింగ్‌ప్యాడ్స్, పుస్తకాలు సమకూర్చాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. వేసవిదృష్ట్యా గ్రంథాలయంలో ఇన్వెర్టర్, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు ఉంచాలని తెలిపారు. ఆయనవెంట జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గ్రంథాలయాధికారులు పాల్గొన్నారు.

నీటి సరఫరాపై పట్టణంలో సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 6: వేసవినేపథ్యంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నీటిసరఫరాకు సంబంధించి మున్సిపల్ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. దీనిలో భాగంగా అధికారులు ఒక ఇంటిని యూనిట్‌గా తీసుకుని దానిలో నీటిసరఫరాకు సంబంధించి వివిధ ప్రశ్నలతో ప్రత్యేక ప్రశ్నావళి తయారు చేసి ప్రజల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భుజంగరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నీటివినియోగం, సరఫరాపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి మిషన్‌భగీరథ లేదా మున్సిపాలిటీ లేదా బోర్‌వెల్ ద్వారా సౌకర్యాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో వార్డు అధికారులు కుమారస్వామి, రమేష్, శంకర్, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు

జైనూర్, ఏప్రిల్ 6: లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకో వాలని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య కోరారు. మండలంలోని దుబ్బగూడ, పోచంలొద్ది, జంగాం, ఉషేగాం, జైనూర్ తదితర గ్రామాల్లో సీఐ అంజయ్య, ఎస్ఐ సందీప్ కుమార్ సీఆర్పీఎఫ్ పోలీసుబలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ సదయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలుప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు లోబడి ప్రవర్తించాలన్నారు.

ఎండలతో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 6: రానున్న రోజుల్లో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అవసరమైతే తప్ప పగటిపూట బయటకు వెళ్లకూడదని సాధ్యమైనంత ఎక్కువగా నీటిని తీసుకోవాలన్నారు. వేసవి నేపథ్యంలో ఉపాధి హామీపనుల వద్ద అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీతోపాటు నీడకోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీరు చివరిఇంటివరకు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

జీతాలు చెల్లించాలి..

- మిషన్ భగీరథ కార్మికులు

జైనూర్, ఏప్రిల్ 6: మిషన్ భగీరథ కార్మికులకు జీతాలు మంజూరు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొద్దిరోజుల నుంచి జీతాలు చెలించడంలో అధికారులు తీవ్రజాప్యం చేస్తున్నారని వారు శనివారం విలేకర్లతో వాపోయారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా తాము విధులకు హాజరై ప్రజలకు తాగునీరందిస్తున్నామన్నారు. అయితే తమకు 4నెలల నుంచి జీతాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తే ఒకనెల మంజూరు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. జీతం రాకపోతే కుటుంబ పోషణ ఎలా చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు వెంటనే జీతాలు చెల్లించాలని లేకపోతే విధులకు వెల్లేది లేదన్నారు. అధికారుల వెంటనే స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు.

నిలిచిన మిషన్ భగీరథ నీటి సరఫరా

సిర్పూర్(టి), ఏప్రిల్ 6: మండలంలోని 16గ్రామ పంచాయతీల పరిధిలో శనివారం నుంచి మిషన్ భగీరథ నీటిసరఫరా నిలిచిపోయింది. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది వేతనాలు చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూవిధులను బహిష్కరించారు. నీటిని సరఫరా నిలిచిపోవడంతో ప్రజలుతాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. తమ వేతనాలు వచ్చే వరకు తాము విధుల్లో పాల్గొనేది లేదని ఆపరేటర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మిషన్‌భగీరథ ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించగా పంపు ఆపరేటర్లు వేతనాల కోసం శనివారం నుంచి విధులను బహిష్కరించారని, వారి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 6: జిల్లాలో మే13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎస్పీ సురేష్‌కుమార్ అదనపు కలెక్టర్ దాసరివేణుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ వరకు 4,55,437మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరికి 676పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 597ఏర్పాటు చేయగా ఇప్పుడు ఆ సంఖ్య 676పెరిగిందన్నారు. దీనిలో 47సమస్యాత్మక, 22మావోయిస్టు ప్రభావిత, 56నెట్‌వర్క్‌లేని పోలింగ్‌కేంద్రాలుగా గుర్తించినట్లు వివరించారు. గతఅనుభవాల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు కాకుండా పోస్టల్‌బ్యాలెట్‌వ్యవస్థ ఏర్పాటుచేసినట్లు ఎలిపారు. శిక్షణ సమయంలో ఫాం రూ.12ద్వారా దరఖాస్తు తీసుకుం టున్నట్లు తెలిపారు. సదరు ఉద్యోగి జిల్లాలోలేదా వారిసొంత నియోజక వర్గంలో ఓటువేసే వెసులుబాటు ఉంటుం దన్నారు. దీనిని ముందుగానే తెలియజేయాల్సి ఉంటుం ద న్నారు. పోస్టల్ ఉద్యోగులు మే3నుంచి 8వరకు ఓటువేయవచ్చన్నారు. ఓటువినియోగంరోజు సాధా రణ సెలవుదినం వర్తిస్తుందని వివరించారు. ఫిర్యా దుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఫిర్యాదులను 1950, లేదా 08733-279033కి ఫోన్ చేయవచ్చన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

ఆసిఫాబాద్: ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, డీఈవో అశోక్, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవితో కలిసి పాఠశాలల్లో మౌలిక వసతులకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 685ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వేసవిసెలవులు ముగిసివచ్చే విద్యాసం వత్సరం ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనను అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. గదులు, విద్యుదీకరణ పనులు, మూత్రశాలల మరమ్మతులు, మూత్రశాలల్లో నీటిసరఫరా, తాగునీటిసౌకర్యం, తరగతి గదుల మరమ్మతు, పైకప్పు, గోడలు, తలుపులు, కిటికీలు ఇతర మరమ్మతు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. బాలికలకోసం ప్రత్యేకంగా మూత్రశాలల నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోగా ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు పాఠశాలల మరమ్మతు పనులపై అంచనా ప్రతిపాదనలు రూపొందిస్తు న్నారని కమిటీల సభ్యులు సహకరించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య, హాజరుశాతం పెంచే విధంగా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. వేసవి ఉష్ణోగ్రత అధికంగా ఉన్న దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమశాఖాధికారి భాస్కర్, ఇంజ నీరింగ్, విద్యాశాఖాధికారులు, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో రూ. 8.81లక్షల నగదు పట్టివేత

వాంకిడి, ఏప్రిల్ 6: వాంకిడి మండలంలోని టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద శనివారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.8.81లక్షలు నగదును పట్టుకున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన 13 మంది కారులో ఆసిఫాబాద్ వైపు వెళ్తుండగా వారివద్ద నుంచి రూ.8.81లక్షలు పట్టుకున్నామన్నారు. తరలిస్తున్న నగదుకు సంబంధించి సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్‌చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో లింగాపూర్ ఎస్సై ప్రవీణ్, ఏఎస్సై బాల్‌సింగ్, హెడ్‌కానిస్టేబుల్ గణేష్, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

సిర్పూర్(టి)లో రూ.4,07,000..

సిర్పూర్(టి), ఏప్రిల్ 6: సిర్పూర్(టి) మండలంలోని రైస్‌మిల్ సమీపంలో వాహనాల తనిఖీల్లో భాగంగా పెద్ద బండ గ్రామానికి చెందిన లోకండే లక్ష్మయ్య రూ.4,07,000 నగదు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. నగదుకు సంబంధించి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలపారు.

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి



దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 6: రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. రైతులకు ఎన్నికలకు సంబంధించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని బస్టాండు ఎదుట పార్టీ నాయకులతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గతంలో తమప్రభుత్వం హయాంలో రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లో రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, రూ.15వేలు, వడ్లకు, మక్కలకు రూ.500బోనస్, రైతు కూలీలకు రూ.12వేలు, కౌలు రైతులకు రూ.15వేలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతు పంటకు మద్దతు ధర ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. రానున్న రోజుల్లో రైతుల కోసం మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు అరిగెల నాగేశ్వర్‌రావు, అరుణ, ద్రుపదాబాయి, చంద్రశేఖర్, నాయకులు సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సేవాలాల్ దీక్షలు

కెరమెరి, ఏప్రిల్ 6: మండలంలోని ఆయాగ్రామాల్లో సేవాదీక్షలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దీక్షల్లోభాగంగా అనార్‌పల్లిలో జగదాంబఆలయంలో భక్తులు పూజలు చేస్తున్నారు. అలాగే శనివారం బోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు రాజు, వస్రం, రాజేష్, ప్రసాద్, అనాజీ, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కెరమెరి, ఏప్రిల్ 6: మండల కేంద్రంలోని బస్టాప్‌లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో అంజద్‌పాషా, ఈజీఎస్ఏపీవో మల్లయ్య, కార్యదర్శులు భీమయ్య, బొజ్జిరావుతదితరులు పాల్గొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

దహెగాం, ఏప్రిల్ 6: కోరం లేక మండల సర్వ సభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సులోచన, ఎంపీటీసీ జయలక్ష్మి హాజరుకాగా మిగితా ఆరుగురు ఎంపీటీసీలు హాజరుకాలేదు. దీంతో సమావేశం వాయిదావేస్తూ ప్రకటించారు. త్వరలోనే సమావేశం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఉద్యోగుల పనివేళలు మార్చండి: హెచ్ఎంఎస్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6: ఓపెన్‌కాస్ట్‌ల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలు మార్చాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రియాజ్ అహ్మద్ కోరారు. ఈమేరకు ఆయన సింగరేణిసీఎండీకి లేఖ రాశారు. ఉత్పత్తితోపాటు కార్మికుల రక్షణపైశ్రద్ధ చూపాలన్నారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నందున మధ్యాహ్నం ఎండలో పనిచేయడం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. అందువల్ల పని వేళలు మార్చడం, దుమ్మురాకుండా నీటిని చల్లా లని, కూలర్లు ఏర్పాటు చేయడం, మాస్కులు, మజ్జిగ ప్యాకెట్లు అందించడం, చర్యలు చేపట్టాల న్నారు. ఇలాంటి చర్యలవల్ల ఉత్పత్తితగ్గకుండా, ఉద్యోగులకు రక్షణ కల్పించి నట్లవుతుందని తెలిపారు.

టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7 గనిపై శనివారం టీబీజీకేఎస్ సభ్యత్వ నమోదు జరిగింది. యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు రమేష్ ఆధ్వర్యంలో పలువురికి సభ్యత్వాలు ఇచ్చారు. తమ యూనియన్‌కు పూర్వ వైభవం తీసుకువస్తామని, కార్మికుల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. ఈనెల24న గోదావరిఖనిలో జరిగే జనరల్‌బాడీ సమావేశానికి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో దుర్గయ్య, రాజునాయక్, రాజేశం, గురుమూర్తి, రాజనర్సు, రత్నాకర్ రెడ్డి, పోషం పాల్గొన్నారు.



సెమీ ఫైనల్‌కు చేరిన సింగరేణి జట్టు

మందమర్రి టౌన్, ఏప్రిల్ 6: ఉత్తర ప్రదేశ్‌లోని సింగ్రోలిలో జరుగుతున్న కోల్ ఇండియా కబడ్డి పోటీల్లో సింగరేణి జట్టు అద్భుతమైన క్రీడాప్రతిభ ప్రదర్శిస్తూ పతకం సాధించే దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలు మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారులు సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. శనివారం అర్ధరాత్రి జరిగే పోటీల్లో సెమీ ఫైనల్, ఫైనల్స్ జరగనుంది. సెమీ ఫైనల్ గెలిచి ఫైనల్‌లో కూడా విజయం సాధించి విజయకేతనం ఎగరవేయాలని సింగరేణియులు కోరుకుంటున్నారు. జట్టు ప్రతిభను అభినందిస్తున్నారు. చాలా సంవత్సరాల తర్వాత సింగరేణిజట్టు సెమీఫైనల్స్‌కు చేరడంపై సీఎండీబలరాం కూడా వీడియోకాన్ఫరెన్సు ద్వారా జట్టు క్రీడాకారులతోపాటు కోచ్ జాన్ వెస్లీని అభినందించారు. విజేతగా నిలవాలని వారిని ప్రోత్సహించారు. విజేతగానిలిచేక్రీడాకారులకు సింగరేణి యాజమాన్యం తగువిధాల ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. కోల్‌ఇండియా పోటీల్లో సింగరేణి కీర్తిపతాకం ఎగరవేయాలనిఆయన ఆకాంక్షించారు. జట్టుక్రీడాకారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి కోచ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



కబడ్డీ జట్టు

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

సమస్యలను పరిష్కరించాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 6: పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని శనివారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను టీపీసీసీ స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కోరారు. అన్ని వార్డుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులు, కొత్తగా వేసిన బోర్లకు మోటార్లను బిగించాలని విన్నవించారు. సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాధవరావు పాల్గొన్నారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తార్నాక - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	స్కైమాల్ - సన్నత్‌నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్- అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

మరియు మీ అభిమాన థియేటర్లలో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంబిక 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
		సినీటౌన్ - మియాపూర్

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

PVR ఎస్2 - వరంగల్	PVR సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస 70 - కత్తల్	శివం 70 - సారపాక	తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ	కవిత - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 - తూప్రాన్	లక్ష్మి - మణుగురు	హరిహర 70 - జమ్మికుంట
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస 70 - నర్సాపూర్	రమేష్ 70 - కారపల్లి	శ్రీనివాస 70 - ఆమంగల్	కృష్ణ టాకీస్ - నందిపేట
దీపా - నిజామాబాద్	రంగ 70 ఎ/సి - వనపర్తి	వెంకటరామా 70 - శిల్పార	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటేశ్వర 70 - కోదాడ
PVR మెట్రో - నిజామాబాద్	భువనేశ్వరి 70 - బిజా	లక్ష్మి 70 - దోర్నకల్	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం

IN CINEMAS NOW

నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,6.15,9.25
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.20pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm	శాలినిశివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.45pm	సినిమాస్ - బాలానగర్ 1.40pm
ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm	సినిమాస్ - చందానగర్ 2.00pm

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05,4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30

సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

ఏసీసీ, ఏప్రిల్ 6 పాత మంచిర్యాలకు చెందిన చింతకింది రాజేష్(39) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొన్ని రోజుల నుంచి అనారోగ్యం బారిన పడడంతో మానసికంగా కృంగిపోయాడు. శుక్రవారం పడుకుంటానని గదిలోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. కుటుంబీకులు గమనించి ప్రభుత్వ ఆసుత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీఐ బన్సీలాల్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 6: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ బన్సీలాల్ పేర్కొన్నారు. శనివారం సీవీ రామన్ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఏటీఎం, ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు 40 రకాల విభిన్నమైన వంటకాలు తయారు చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు వంటకాలు తయారు చేసిన వారిని అభినందించారు. అధ్యాపకులు రమణ, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నస్పూర్: ఊరు శ్రీరాంపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన నిర్వహించారు. అదనపు ఎస్సై జితేందర్ సింగ్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై సూచనలు, సలహాలను ఇచ్చారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

చెన్నూరు, ఏప్రిల్ 6: సినిమా హీరో అల్లు అర్జున్ పుట్టిన రోజు ఈ నెల 8న పురస్కరించుకుని శనివారం ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రక్తదాన శిబిరం నిర్వహించారు. మంజుల-సత్యనారాయణరావు దంపతుల సహకారంతో నిర్వహించిన శిబిరంలో 52 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందించారు. మంచిర్యాల బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి, హెచ్ఎం స్వర్ణప్రియ, ప్రేంకుమార్‌సింగ్, ప్రణయ్‌కుమార్, రాజ్‌కుమార్, మల్లేశ్వరి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టులను తనిఖీ చేసిన పోలీసులు

దండేపల్లి, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం నెల్కి వెంకటాపూర్ బీటీ రోడ్డు నుంచి తానిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని కుందేళ్ళపహాడ్ గ్రామం వరకు అన్ని కల్వర్టులను, పోలింగ్ స్టేషన్లను సీఆర్పీఎఫ్ జవాన్లు తనిఖీ చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎస్సై స్వరూపరాజ్, సీఆర్పీఎఫ్ ఎస్సై అభయ్‌శర్మ, కానిస్టేబుల్ శేఖర్, సీఆర్పీఎఫ్ జవాన్లు ఉన్నారు.

కానిస్టేబుల్ బైక్ విక్రయించారని వీడియో వైరల్

జన్నారం, ఏప్రిల్ 6: జన్నారం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మహేందర్ ద్విచక్ర వాహనాన్ని స్వీపర్ వెంకటేష్, హోంగార్డు శ్రీనివాస్, గత ఎస్ఐ సతీష్‌లు అమ్ముకున్నారని ఆరోపిస్తూ శనివారం సోషల్ మీడియాలో వీడియో విడుదల చేయడం వైరలైంది. ఈ విషయం మండలంలో చక్కర్లు కొట్టడంతో ప్రస్తుత ఎస్ఐ రాజవర్ధన్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో పనిచేసిన ఎస్ఐ సతీష్‌ను ఫోన్‌లో సంప్రదించగా అసలు తనకు ఈ విషయం తెలియదని, కానిస్టేబుల్ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ద్విచక్ర వాహనంతో తనకు సంబంధం లేదని చెప్పాడు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

జైపూర్, ఏప్రిల్ 6: దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. శనివారం నర్వ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడుతూ రెండు సీట్లతో మొదలైన బీజేపీ నేడు అతి పెద్ద ప్రజాస్వామ్య పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్రమోదీ ప్రధాని అవుతారని, పెద్దపల్లి పార్లమెంట్‌లో తనను గెలిపిస్తే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. నాయకులు ఎల్లయ్య, లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ పట్టణాధ్యక్షురాలు దార కళ్యాణి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కోదండరామాలయం శక్తి కేంద్రం పరిధిలో టిఫిన్ బైటెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు బీజేపీలో చేరగా వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ, సుధీర్‌గౌడ్, రాచర్ల సంతోష్‌లు కండువాలు కప్పి ఆహ్వానించారు. నర్సింగ్, విజయ్, శంకర్, శ్రీనివాస్, యుగేందర్, స్వామి, రాములు, శ్రీనివాస్, సుమలత పాల్గొన్నారు.

భీమిని: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బిట్టూరుపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించారు. హనుమాన్ దేవాలయంలో టిఫిన్ బైటక్ ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే ఎక్కువ మంది కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సత్యనారాయణ, మోహన్, రజని, శంకర్, బత్తిని రమేష్ గౌడ్, పొట్లపల్లి శేఖర్, అమిత్ సింగ్, పాల్గొన్నారు.


బెల్లంపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నెన్నెల: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు శైలెందర్‌సింగ్ పతాకాన్ని ఆవిష్కరించారు. టిఫిన్ బైఠక్ నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. చిలువేరు శేషగిరి, అంగలి శేఖర్, గడ్డం శ్రీనివాస్‌గౌడ్, కోట వంశీ, కూనారపు యాదగిరి, సాయికిరణ్, నల్లి తిరుపతి పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: మున్సిపాలిటీ, మండల శాఖల ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. శక్తి కేంద్రాల్లో పట్టణాధ్యక్షుడు హరిగోపాల్, బొప్పు కిషన్‌లు జెండా ఎగురవేశారు. అనంతరం టిఫిన్ బైటెక్ నిర్వహించారు. నరేష్‌చంద్‌జైన్, రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.


నర్వ గ్రామంలో జెండా ఎగురవేస్తున్న గోమాస శ్రీనివాస్

శ్రీరాంపూర్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శక్తికేంద్రాల పరిధిలో పార్టీ జెండాలు ఎగురవేశారు. టిఫిన్ బైటక్ నిర్వహించారు. ఆయా సత్రం రమేష్, సదానందం, తిరుపతి, కమలాకర్, మొగిలి, శ్రీకాంత్, మహేష్, కామరాజు పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తా, మోడీనగర్, అచ్చలాపూర్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. మద్దెల శ్రీనివాస్, శేషగిరి, చిరంజీవి, విజయ్, ఏమర్ల ప్రదీప్, భరత్, కుమార్, మల్లేష్, విగ్నేష్, చరణ్, మహేష్ పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. జెండా ఎగురవేశారు. సంపత్‌కుమార్, కేశవరెడ్డి, బాకి కిరణ్, రెడ్డి బాలరాజు, శంకర్, ప్రసన్న, సంపత్, తిరుపతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టు


ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

చెన్నూరు, ఏప్రిల్ 6: రాష్ట్రస్థాయి విద్యార్థి అధ్యయన ప్రాజెక్టులో భాగంగా మండలంలోని కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ చదువుతున్న విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. చెన్నూరు పూర్వ వైభవాన్ని ప్రస్తుత జీవన విధానాన్ని రాష్ట్ర స్థాయి వేదికపై ప్రదర్శించడంతో ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ఎంపికైందన్నారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ప్రాజెక్టులో హిస్టరీ అధ్యాపకురాలు శిరీష ఆధ్వర్యంలో విద్యార్థులు మేఘన, అక్షిత, రవికిరణ్, సంపత్, రిమిన్ కుమార్‌లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

జైపూర్, ఏప్రిల్ 6: అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని డిప్యూ టీ రేంజ్ అధికారి ఎస్. సాగరిక పేర్కొన్నారు. శనివారం దుబ్బపల్లిలో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ, ఎండ నుంచి ఉపశమనంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అడవిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే జంతువులు, మొక్కలకు, జీవ జాతికి ప్రమాదం జరుగుతుందన్నారు.


మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ రేంజ్ అధికారి

పశువుల కాపర్లు, రోడ్లపై వెళ్లేవారు సిగరెట్, బీడీలు కాల్చి ఆర్పకుండా పడేయడం, వంటలు చేసుకున్న తర్వాత మంటలను ఆర్పివేయకపోవడం వల్ల నిప్పురవ్వలు గాలిలో కలిసి అడవిలోని ఆకులపై పడితే అగ్ని ఏర్పడుతుందన్నారు. అడవిలో చిన్నగా మంట కనిపించినా వెంటనే ఆర్పివేయాలని సూచించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది దీక్ష, శృతి, రాము తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఏసీసీ, ఏప్రిల్ 6: మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశానికి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగులు సీట్ల కోసం నిర్వహించే పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6వ తరగతి పరీక్షకు 1358 మంది, మధ్యాహ్నం పరీక్షకు 511, 8 తరగతికి 405, 9వ తరగతికి 185 మంది, 10వ తరగతికి 54 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

ఔత్సాహిక కళాకారులకు అవకాశం

నస్పూర్, ఏప్రిల్ 6: జిల్లాలోని ఔత్సాహిక కళాకారులకు సినిమాలో నటించే అవకాశం కల్పిస్తున్నామని సినీ నిర్మాత ముద్దం నరేష్‌వర్మ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైరాన్‌పల్లి సినిమాలో మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్ జిల్లాలకు చెందిన కళాకారులే నటించారన్నారు. ఇక్కడ కళాకారులను ప్రోత్సహించడానికి జూన్‌లో తిర్యాణి టైటిల్‌తో సినిమా షూటింగ్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కళాకారులు గజ్జెల్లి రాయలింగు, గురుమూర్తి, సందేశ్, ప్రవీణ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో తనిఖీలు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 6 : జిల్లా కేంద్రలోని పలు ప్రైవేటు ఆసుపత్రులపై శనివారం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. సంబంధిత వైద్య సదుపాయాలు, ఆసుపత్రిలోని వైద్యులు లేరని కౌన్సిల్ సభ్యులు ఎగ్గని శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లు పేర్కొన్నారు. చంద్ర, అమృత, లోటస్ ఆసుపత్రుల్లో సరైన వైద్య సదుపాయాలు లేవని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా ఆసుపత్రులు నడుపుతున్నారని, ఆసుపత్రిలో వైద్యులు లేరని తేల్చారు. ఆసుపత్రులపై కేసు నమోలు చేసేందుకు జిల్లా వైద్య శాఖ అధికారి, కలెక్టర్, డీసీపీకి నివేదిక అందజేశామని, తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు సమాచారం అందజేశామని తెలిపారు. సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి


బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి

ఏసీసీ, ఏప్రిల్ 6 : గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి అర్పితరెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రిలో నిర్వహించిన లీగల్ అవేర్‌నెస్ క్యాంపులో మాట్లాడారు. గర్భిణీలు గర్భం దాల్చిన పుటి నుంచి ప్రసవం అయ్యే వరకు డాక్టర్ల సూచనలు, సలహాలు పాటిస్తూ సమతుల ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని బాలింతలు, పిల్లల వార్డులను సందర్శించి సేవలను పరిశీలించారు. ఆర్ఎంవో భీష్మ, ప్రొఫెసర్ వేదవ్యాస్, గైనకాలజిస్టులు కీర్తిశ్రీ, డాక్టర్ ప్రశాంతి, లీగల్ హెడ్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలి

మందమర్రిరూరల్, ఏప్రిల్ 6 : గ్రామాల్లో నీటికొరత లేకుండా చూడాలని ఎంపీడీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటిపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దాని ప్రకారం నీటిని సరఫరా చేయాలని పేర్కొన్నారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ బోర్లను వాడాలన్నారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో బీరయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జన్నారం: గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి దత్తరాం సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం పనులు చేసే ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో, ఎంపీవో పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కాగజ్‌నగర్, ఏప్రిల్ 6: కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి అంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిర్పూరు అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, పట్టణ ప్రధానకార్యదర్శి చేరాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జిప్రసాద్, చిప్పకుర్తి శ్రీనివాస్, ప్రసాద్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్/వాంకిడి/పెంచికల్పేట/బెజ్జూరు/సిర్పూర్(టి)/దహెగాం: మండలాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆసిఫాబాద్‌లో బీజేపీ జిల్లాఉపాధ్యక్షుడు విశాల్ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో నాయకులు గణేష్ పాల్గొన్నారు. వాంకిడిలో బీజేపీ నియోజకవర్గఇన్‌చార్జి కొట్నాక విజయ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రావన్‌కుమార్, వికాస్, నాగరాజు, శ్రీకాంత్, మహేష్, సాయికృష్ణ,గణేష్,రాకేష్ పాల్గొన్నారు. పెంచికలపేటలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మధుకర్, రమేష్, సంతోష్, భాస్కర్, వెంకటేశ్వర్, వెంకటేష్, హరీష్, రాజన్న, సాయిబాబు, శంకరి, మల్లేష్, వెంకటేష్, ప్రభాకర్, బెజ్జూరులో బాలకృష్ణ, మనోహర్‌గౌడ్, మల్లేష్, చంటి, మహేష్, తిరుపతి, రమేష్, విలాస్, సిర్పూర్(టి)లో శంకర్, మహేష్, మారుతి, సత్యనాఆరాయణ, నాని, భగవాన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. దహెగాం లో ఐనంగ్రామబీఆర్ఎస్ నాయకుడు ఎల్ములై ప్రశాంత్ బీజేపీలోచేరారు.కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ధనుంజయ్, నాయకులు ప్రవీణ్, పురు షోత్తం, మల్లేష్, సత్యనారాయణ, నారాయణ పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు


వాంకిడిలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న కోట్నాక విజయ్‌కుమార్

ఏనుగు మహారాష్ట్రకు వెళ్లింది

● జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్


వివరాలు వెల్లడిస్తున్న నీరజ్‌కుమార్ టిబ్రేవాల్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 6: మూడు రోజులుగా పెంచికల్‌పేట ప్రాంతంలో తిరిగిన ఏనుగు మహారాష్ట్ర ప్రాంతానికి వెళ్లినట్టు జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏనుగు దాడిలో ఇద్దరు మృత్యువాత పడిన ఘటనలో వివరాలు సేకరించి పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికలను పంపించినట్టు తెలిపారు. ఏనుగు ప్రాణహిత దాటి మహారాష్ట్రకు వెళ్లినట్టు అడుగులు గుర్తించినట్టు తెలిపారు. సమావేశంలో ఎఫ్ఆర్‌వో రమాదేవి, ఎఫ్‌బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏనుగుల స్థితి గతులపై అవగాహన

సిర్పూరు అటవీ డివిజన్‌లో పని చేస్తున్న ఎఫ్ఆర్‌వోలు, ఎఫ్‌బీవోలకు శనివారం కాగజ్‌నగర్ అటవీశాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు దాని శరీర అవయవాలపై నిపుణులు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రేవాల్, ఎఫ్ఆర్‌వోలు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

చిన్నవట్రలో.. విధ్వంసం

● ప్రాణహిత తీరం దాటగానే చిన్నవట్రలో మత్స్యకారుడి పందిరి ధ్వంసం

● ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం

పెంచికలపేట/ బెజ్జూరు, ఏప్రిల్ 6: నాలుగు రోజుల పాటు అధికారులకు, అటవీ ప్రాంత గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఏనుగు ఎట్టకేలకు ప్రాణహిత దాటి మహారాష్ట్ర అడవిలోకి వెళ్లింది. ఏనుగు శుక్రవారం మహారాష్ట్రకు వెళ్లినట్లు ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో సుధాకర్ శనివారం అధికారిక ప్రకటన ద్వారా తెలిపారు.


ప్రాణహిత నదిలో ఏనుగు పాదముద్రలు చూపుతున్న అటవీ అధికారులు

మహారాష్ట్ర లోని చిన్నవట్ర గ్రామానికి చెందిన మత్స్యకారుడు గంగాధర్ చేపల వేట కోసం ప్రాణహిత నదిఒడ్డున తాత్కాలికంగా చిన్నగుడిసె ఏర్పాటు చేసుకుని చేపలను వేటాడుతున్నాడు. ప్రాణహిత తీరందాటిన ఏనుగు గంగాధర్ వంట చేసుకు నేందుకు ఏర్పాటు చేసుకున్న పందిరిని కూల్చివేసింది. శుక్రవారం అతడు తన బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లాడు. రాత్రి ఏనుగు విధ్వంసం చేసిన సమయంలో అక్కడ ఎవరూ లేరు. పందిరిలోని వంటకు ఉపయోగించే వస్తువులను చిందరవందర చేసింది. అలాగే గంప కింద ఉన్న కోడిపుంజుపై ఏనుగు అడుగుపడడంతో చని పోయింది. ఏనుగు సమీపఅటవీప్రాంతంలోకి వెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు.

వాగులో మునిగి కార్మికుడి మృతి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 6: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలోని బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం వచ్చి పిడం పోశం(40) కార్మికుడు ప్రమా దవశాత్తు వాగులో మునిగి శనివారం మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. భీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన పోశం కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వాగులో తోటి కూలీలతో కలిసి స్నానం చేస్తుండగా నీటిలో మునిగిపోయాడు.శనివారం ఉదయం పోశం మృతదేహాన్ని గుర్తించారు. పోశం కుమారుడు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు


లింగాపూర్ మండలంలో నిర్మానుష్యంగా మారిన రోడ్డు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 6: జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుకుం టున్నాయి. శనివారం జిల్లాలో 44.4డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8గంటలనుంచే ఎండ సుర్రుమంటోంది. మధ్యాహ్నం వరకు ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండతోపాటు వడగాలులు విపరీతంగా వీస్తుండడంతో జనం ఉక్కపోతతో, ఎండవేడిమితో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. జిల్లాలో పెంచికల్పేట మండలం ఎల్కపల్లిలో 44.4డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలోని మిగతా మండలాలైన కెరమెరిలో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా దహెగాం, తిర్యాణిలో 43.1డిగ్రీలు, పెంచికలపేట, కాగజ్‌నగర్‌లలో 43డిగ్రీలు, కౌటాల మండలంలో 42.9డిగ్రీలు, వాంకిడి, సిర్పూర్(టి) లలో 42.8 డిగ్రీలు, రెబ్బెన మండలంలో 42.7డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో 42.5డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

దహెగాం, ఏప్రిల్ 6: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. చేతిపంపులు, రక్షిత మంచినీటిపథకాల్లో సమస్యలు తలెత్తకుండా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఇనేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కౌటాల, ఏప్రిల్ 6: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్ సుల్వకనకయ్య ఆలయ వార్షికోత్సవం కోసం ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించగా మండ లంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప సతీ మణి రమాదేవి, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమణి రుక్మిణి ఆలయంలో పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న కోనేరు రమాదేవి

రోడ్డుపై గుంతలను పూడ్చిన పోలీసులు

భీమిని, ఏప్రిల్ 6: టేకులపల్లి రాం పూర్ ప్రధాన రహదారిపై ఉన్న గోతులను స్థానికపోలీసులు పూడ్చే పనులను శనివారం చేపట్టారు. మూడు కిలోమీటర్ల మేరక ఉన్న గోతుల్లో ట్రాక్టర్లతో 60 ట్రిప్పుల మట్టి, మొరాన్ని వేయించి చదును చేశారు. పోలీసులు చేసిన పనితో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తప్పి నట్లు అయింది. ఎస్సై మాట్లా డుతూ మూడు కిలోమీటర్ల రహదారి గుంతలతో వాహన దారులకు ఎంతో ఇబ్బంది పడే వారని దానిని చూసి గుంతలను పూడ్చి వేయాలనే సంకల్పంతో మండల ట్రాక్టర్ యజమానుల సహకారంతో పూడ్చి వేశామన్నారు.


రాంపూర్ వద్ద గుంతలను పూడ్చుతున్న ఎస్సై విజయ్ కుమార్

కాంగ్రెస్‌లో చేరిన వెంకట్రావు?

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6 : సీనియర్ కార్మిక నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్రావు హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆయనకు పార్టీ కండువా కప్పారు. బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా పనిచేశారు. గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందు ఆ పదవికి రాజీనామా చేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

తాగిన మైకంలో ఆత్మహత్య


నీలయ్య(ఫైల్)

బెజ్జూరు, ఏప్రిల్ 6: మండలంలోని నాగులవాయి గ్రామానికి చెందిన సెండె నీలయ్య(42) తాగిన మైకంలో శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. మద్యం మత్తులో పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అయితే డాక్టర్ సూచనమేరకు సిర్పూర్(టి) సామాజిక ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.


క్యాలెండర్ ఆవిష్కరణ

కాగజ్‌నగర్, ఏప్రిల్ 6: స్థానిక ఓల్డుకాలనీలో శ్రీ ఉమామహేశ్వర మార్కండేయదేవాలయంలో పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి వెంకటేష్, కొంగ సంపత్, కరుణాకర్, వంగరి రవి, సదానందం, నల్లకృష్ణ, బంక వీరయ్య, వెంకటయ్య, విశ్వేశ్వర్‌రావు, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

దండేపల్లి/మందమర్రి టౌన్, ఏప్రిల్6: హైదరాబాద్‌లో తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆధ్వర్యంలో శనివారం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక వాహనంలో తరలివెళ్లినట్లు గడ్డం త్రిమూర్తి తెలిపారు. మందమర్రిలో బస్సులను కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్‌గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు
5
ఆదివారం 7 ఏప్రిల్ 2024



ముందస్తు పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ

ఏసీసీ, ఏప్రిల్ 6: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేర కు 2024-25 సంవత్సరానికి మున్సిపాలిటీకి చెల్లించా ల్సిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30లోగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5 శాతం తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రంజాన్ వేళలు	
ఇఫ్తార్ ఆదివారం	6:33
సహర్ సోమవారం	4:42

జోరుగా నీళ్ల దందా



- శుద్ధజలం పేరుతో బోరు నీటి అమ్మకాలు
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు
- నిబంధనలకు తిలోదకాలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



మంచిర్యాల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతున్నాయి.... గొంతు తడుపుకోవడానికి ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. డబ్బులు పెట్టి నీటిని కొనుక్కోవలసిన పరిస్థితి.. ప్రజల అవసరాన్ని ఆసరా చేసుకొని కొందరు నీళ్ల దందాకు శ్రీకారం చుడు తున్నారు. ఇష్టారాజ్యంగా శుద్ధజల ప్లాంట్లను నెలకొల్పుతున్నారు. నిబంధనలకు తిలో దకాలిస్తూ మినరల్ వాటర్ పేరిట బోరు నీటిని అమ్ముతున్నారు. అంది నకాడికి దండుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

అనారోగ్యాలకు మూలం...

అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వైద్యులు చెబుతుంటారు. కాచి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం మూలంగా అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగు తున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. టైఫాయిడ్, కామెర్లు, అతిసారం, కడుపుమంట, గొంతు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మినరల్ వాటర్ పేరుతో...

మినరల్ వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు మామూలు నీటిని సరఫరా చేసి అక్రమంగా డబ్బు సంపాదనకు తెరలేపారు. వేసవి కాలంలో మినరల్ వాటర్ (బోరు నీరు) ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. బోరు నీటికి కొన్ని రసాయనాలు కలిపి మినరల్ వాటర్ పేరుతో అమ్మకాలు జరుపుతున్నా పట్టించుకునే వారులేరు. జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా మినర ల్ వాటర్ వ్యాపారులు బహిరంగంగా నీటిని విక్రయిస్తున్నారు. అయినా అధికా రుల దృష్టికి రాకపోవడం అనుమానాల కు తావిస్తోంది. పట్టణంలో దాదాపు 50 వరకు ప్లాంట్లు ఉండగా, ఎక్కడా కూడా నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు.

నిబంధనలు ఇవీ...

ఆధునిక యంత్రాల సహాయంతో నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్‌గా తయారు చేయాల్సి ఉంటుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేస్తారు. క్లోరినేషన్ చేసిన నీటిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి కార్బన్, మైక్రాన్ ఫిల్టర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉంటుంది. తరవాత మరో కంపార్ట్‌మెంట్‌లోకి నీటిని పంపి అల్ట్రా వైలెట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి సూక్ష్మక్రిములు లేకుండా మార్చాల్సి ఉంటుంది.

చివరి దశలో ఆక్సీజన్ పంపడం ద్వారా ఆక్సీకరణ జరిపి రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి. అనంతరం ప్రతీ లీటర్ నీటిలో 75 ఎంఎల్ కాల్షియం, 35 ఎంజీ మెగ్నీషియం, 0.3 ఎంజీ ఐరన్ ఉండేలా చూడాలి. క్లోరైడ్ ఒక మిల్లీగ్రామ్ మించకుండా జాగ్రత్తలు వహించాలి. ఇలా తయరు చేసిన నీరు వారం రోజులలోపు వినియోగించాలి. ప్రతీ ఆర్‌ఓ ప్లాంట్‌లో ఆహార కల్తీ తనిఖీ భారత ప్రమాణ సంస్థ (ఐఎస్ఐ)లోని 145, 43 సెక్షన్‌ల కింద రిజిస్టర్ కావాలి. అయితే జిల్లాలో ఈ నిబంధనలన్నీ కాగితాలకే పరిమితం కావడం గమనార్హం. పెళ్లిళ్లు, ఇతర కార్యాల లో వాటర్‌క్యాన్‌ల వినియోగం పెరిగిపోవడంతో వ్యాపారులు బోరు నీటిని క్యాన్లలో నింపి అందులో కొన్ని రసాయనాలను కలిపి విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

కానరాని తనిఖీలు...

అక్రమ నీటి వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసినా తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. జిల్లాలో 400పైచిలుకు మినరల్ వాటర్ ప్లాంట్లు, ఆర్‌ఓ ప్లాంట్ల పేరుతో నీటి విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక చిన్న గదిలో నిర్వాహకులు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్లాంట్లలో తయారు చేసిన నీటిని 20 లీటర్ల క్యాన్‌కు రూ.20, కూల్ వాటర్ అయితే రూ.40 చొప్పున విక్రయాలు జరుపుతున్నారు. నిబంధనల ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.25 లక్షల నుంచి రూ. 40 లక్షల వరకు పెట్టుబడి అవసరం ఉంటుంది. అయితే చాలా మంది తక్కువ ఖర్చుతో నిబంధనలకు విరుద్ధంగా మినరల్ వాటర్, ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ నీటి వ్యాపారం చేస్తున్నారు.

మండుతున్న ఎండలు..

- జిల్లాలో 44.4 డిగ్రీలు నమోదు
- ఇళ్లు దాటేందుకు జంకుతున్న జనం


జనసంచారం లేని మంచిర్యాల-లక్షెట్టిపేట జాతీయ రహదారి

మంచిర్యాల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సూర్యతాపానికి ప్రజలు అల్లాడు తున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 10 గంటలకే అధిక ఉష్ణోగ్రత నమోదు అవుతోంది. దీంతో మధ్యాహ్నం 12 గంటలకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. విపరీతమైన వేడి కారణంగా అత్యవసరమైతే తప్ప, జనం ఇళ్లుదాటి బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అదికూడా చెట్లనీడను ఆశ్రయిస్తూ రాకపోకలు సాగిస్తున్నారు. చిరు వ్యాపారులు మధ్యాహ్నం సమయంలో దుకా ణాలు మూసి ఉంచుతున్నారు. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఎండవేడి మరింతగా పెరిగే అవకాశాలు ఉండటంతో ప్రజలు ఆందోళన చెం దుతున్నారు. కూలర్లు, ఏసీలను విని యోగిస్తున్నారు. విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావారణ శాఖ జిల్లా వ్యాప్తంగా ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

జిల్లాలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు

జిల్లాలో శనివారం గరిష్ఠంగా 44.4 డిగ్రీలు, కనిష్ఠంగా 41.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హాజీపూర్ మండలంలో 44.4 డిగ్రీలు, నస్పూర్, కాసిపేటలో 44.2, మంచిర్యాల, భీమారంలో 44.1, జైపూర్ 43.6, జన్నారం, దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 43.2, లక్షెట్టిపేట, వేమనపల్లిలో 43.1, బెల్లంపల్లిలో 42.9, నెన్నెలలో 42.8, భీమినిలో 42.7, కోటపల్లిలో 42.4, మందమర్రి, దండేపల్లిలో 42.2, జైపూర్, కన్నెపల్లిలో 42.1, తాండూర్‌లో 41.9, చెన్నూర్‌లో 41.7, కన్నెపల్లి, కోటపల్లిలో 41.6, చెన్నూర్‌లో 41.2 డిగ్రీలు నమోదయ్యాయి.


నిర్మానుష్యంగా మంచిర్యాల బైపాస్ రోడ్

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి


మంచిర్యాల, చెన్నూరు రైతుదీక్షలో పాల్గొన్న బాల్కసుమన్, కొప్పుల ఈశ్వర్, దివాకర్‌రావు, బెల్లంపల్లి దీక్షలో దుర్గం చిన్నయ్య

ఏసీసీ, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శనివారం ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రైతుదీక్షలో మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావులతో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ యాసంగి సీజన్ నుంచే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ.15 వేలకు పెంపు, పంటలకు రూ. 500 బోనస్, రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి క్రికెట్ చూడానికి ఉన్న సమయం రైతులను పరామర్శించడానికి లేదని విమర్శించారు. లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, తిప్పని లింగయ్య, పెంట రాజయ్య, పాల్గొన్నారు.

చెన్నూరు: పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, యాసంగి సీజన్ నుంచే ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లు పేర్కొన్నారు. పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులకు మద్దతుగా నిరసన దీక్ష చేపట్టారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ లను, రైతులను మోసం చేస్తోందన్నారు. ఎండిపోయిన పంటలకు రూ.25 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి, చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు. కాంగ్రెస్ అక్రమాలను ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని, చెన్నూరులో దీక్షకు అనుమతులు ఉన్నా టెంటు పీకేశారని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేక్ చెన్నూరు అభివృద్ధి మరచి నాలుగు నెలలుగా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ ఏఐసీసీకి, సీఎం రేవం త్‌రెడ్డికి వందల కోట్లు చెల్లించి కొడుకుకు ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

బెల్లంపల్లి: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. రైతులకు మద్దతుగా నిరసన దీక్షలో మాట్లాడుతూ ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కొందరు బీఆర్ఎస్ పార్టీని వీడుతానని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కేసీఆర్ కుటుంబపాలన చేస్తున్నాడని పేర్కొన్న వివేక్ నేడు కాకా కుటుంబపాలన చేస్తోందన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్థానికంగా ఉంటానని ఆలయంలో బాండ్ పేపర్ రాసిచ్చి గెలిచిన తర్వాత ఒక్క రోజు కూడా బెల్లం పల్లిలో నిద్రపోలేదన్నారు. జడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ నిరంజన్‌గుప్తా, మున్సిపల్ వైస్‌చైర్మన్ సుదర్శన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, లక్ష్మ ణ్, జెడ్పీటీసీ బానయ్య, ఎంపీపీ ప్రణయ్, నాయకులు పాల్గొన్నారు.

అధికారులు హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదు

ఏసీసీ, ఏప్రిల్ 6: జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజనల్ అధికారులు, జిల్లాస్థాయి అధికారులు హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని అదనపు కలెక్టర్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున, లోక్‌సభ ఎన్నికల విధుల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆదేశాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఏసీసీ, ఏప్రిల్ 6: శ్రీచైతన్య పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ప్రీప్రైమరీ నుంచి హైస్కూల్‌కు ప్రమోటైన విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్ష్యంలో సర్టిఫికెట్లు అందించారు. ప్రిన్సిపాల్ జోబిన్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం రాజు, జయశ్రీ, పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

జన్నారం, ఏప్రిల్ 6 : జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. 15 మంది ఎంపీటీసీలకు ఒకరు మాత్రమే హాజరుకావడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్లీ సమావేశం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి తాగు నీరందించాలి


ఆరేపల్లి గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ సంతోష్

భీమారం, ఏప్రిల్ 6: వేసవిలో ప్రతీ ఇంటికి తాగు నీరందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి, ఎల్కేశ్వరం, ఆరేపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. బోర్ల వద్దకు వెళ్లి నీటిని తాగి చూశారు. ఆరేపల్లిలో నీటి సమస్య ఉందని ప్రజలు కలెక్టర్‌కు విన్నవించారు. కొత్తపల్లి పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కార్యదర్శికి సూచించారు. ఎల్కేశ్వరంలో నర్సరీని పరిశీలించారు. మొక్కల సంరక్షణకు కృషి చేస్తున్న కార్యదర్శిని అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ పైపులైన్ల లీకేజీని అరికట్టి నీటిని సక్రమంగా సరఫరా చేయాలన్నారు అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలు ఉదయం 5 నుంచి 10 గంటలలోగా పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఉపాధి పనుల ప్రదేశాల్లో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎంపీడీవో రాథోడ్ రాధ, తహసీల్దార్ సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, కార్యదర్శులు ఉన్నారు.

పశుసంపదను రక్షించుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్: రైతులు, పశు పోషకులు పశు సంపదను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించుకోవాలని, సకాలంలో టీకాలు వేయించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో పశు సంవర్ధక శాఖ సంచాలకులు రమేష్‌తో కలిసి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పోస్టర్లను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఈ వ్యాధి వస్తుందని, 3 నెలలు పైబడిన అన్ని గోజాతి, గేదెజాతి పశువులకుటీకాలను వేయించాలని సూచించారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి


బేరహన్‌గూడలో తాగునీటి బావి వద్ద అదనపు కలెక్టర్

దండేపల్లి,ఏప్రిల్ 6: వేసవికాలం దృష్ట్యా ప్రజ లకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని తాగునీటి సరఫరా జిల్లా నోడల్‌అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. శనివారం తానిమడుగు, బేరహన్ గూడ గిరిజన గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. బేరహన్‌గూడలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించారు. బహిరంగ బావుల నుంచి వినియోగించే నీటిని పరీక్షించాలన్నారు. ఉపాధిహామీ ద్వారా చేపట్టే పనులను కూలీలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య అధికారులు, సిబ్బంది పని తీరును పరిశీలించి రిజిష్టర్, రికార్డులను తనిఖీచేశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, వైద్యాధికారి సతీష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ శిరీషా, కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.









